e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME, Trademark, Food License (Fssai), ISI License, RNI, Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 02-9-2025 సంపుటి : 1 సంచిక :81 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

# పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం

- సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు
- రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు
- అన్నమయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు







రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అన్నారు. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం

మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది.' అని చంద్రబాబు అన్నారు. వైకాపా ఎమ్మెల్యలకు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు.

## తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు..

### ఏ తేదీన ఏయే వాహన సేవలంటే..?



2లో

## ఎన్నో సంక్షోభాలను పరిష్కరించిన నేత చంద్రబాబు: మంత్రి గొట్టిపాటి



అమరావతి: ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30ఏళ్లు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు పాలన రెండు తెలుగు రాష్ట్రాలకు స్వర్ణయుగమని పేర్కొన్నారు. 15 ఏళ్ల కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన నేత అని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టి తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు.
"నాడు చంద్రబాబు రూపొందించిన విజన్ 2020 కలను సాకారం చేసి చూపించారు. దేశంలో నదుల అనుసంధానానికి ఆయన ఆద్యుడు.

పేజి 2లో ▶

## భాజపా నాయకులు కింగ్/కింగ్ మేకర్ కావాలి: పీవీఎన్ మాధవ్



2లో

## విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

- పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత
- చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు

పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయమన్నారు.



పేజి 2లో ▶

## ఏపీకి మూడు రోజుల పాటు వర్షసూచన



2లో

## ఇంట్లో 'నాన్న'.. పనిలో 'బాస్'..

### సీఎం చంద్రబాబుకు లోకేశ్ విషెస్

చంద్రబాబు ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల క్రితం చేపట్టిన బాధ్యతలు ఒక మైలురాయి కంటే ఎక్కువ అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. హైటెక్ సిటీ నుంచి క్వాంటం వరకూ సీఎంగా ఆయన ప్రయాణం ఒక సజీవ వారసత్వమని కొనియాడారు. బయోటెక్ ఆకాంక్షల నుంచి డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థల వరకు ఈ పురోగతే ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్న నాన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.



పేజి 2లో ▶

## ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ)లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై ఇప్పటికే సీఆర్డీఏ 50 ఎకరాలు కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా ఏక్యూసీసీ ఏర్పాటు కానుంది. వివిధ రంగాల్లో పరిశోధనలు, యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు వినియోగించుకునేందుకు వీలుగా క్వాంటం వ్యాలీ సేవలందిస్తుంది. 2 వేల చదరపు అడుగుల్లో 133 క్యూబిట్, 5కె గేట్స్ క్యాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఐబీఎం సంస్థ ముందుకు వచ్చింది.




పేజి 2లో ▶

# దార్శనికతకు పర్యాయపదం చంద్రబాబు

-డా.యం.ఉమేష్ రావు



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: ముప్పై సంవత్సరాల క్రితం తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసి, సరికొత్త ఆలోచనలతో అభివృద్ధిని సుస్థిరం చేసిన చంద్రబాబు నాయుడు దార్శనికతకు పర్యాయపదంగా నిలిచారని కొనియాడారు.తరలి రండి జన్మభూమికి.. తల్లి పాల రుణం తీర్చుకోవడానికి అని 1997 జనవరి 1న చంద్రబాబు ప్రవేశపెట్టిన 'జన్మభూమి' కార్యక్రమం ఎన్నో పల్లెల్లో అభివృద్ధి వెలుగులు తీసుకొచ్చిందని, ప్రవాసాంధ్రులను సైతం కదలించి వారు జన్మభూమికి సేవ చేసేలా చేసిందని అన్నారు.పాలనలో పారదర్శకత కోసం ఈ-గవర్నెన్స్, ప్రజలకు ఈ-పరిపాలన అందించేందుకు 160 సేవలతో ఈ-సేవా కేంద్రాల ఏర్పాటు, ఏపి అధికారిక వెబ్సైటు "ఏపీ ఆన్లైన్", రికార్డుల కంప్యూటీకరణ, రెవెన్యూ శాఖను కంప్యూటీకరణ చేసింది చంద్రబాబు అని, నేడు వాట్సప్ గవర్నెన్స్ తో పరిపాలనను మన అరచేతిలోకి తెచ్చారని తెలిపారు.ఒక ముఖ్యమంత్రి తన పాలనలో టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలను అందించడం అన్నది దేశం మొట్టమొదటిసారిగా చంద్రబాబు రూపంలో చూసిందని, టెక్నాలజీ ఫలాలు సామాన్యుడికి అందినప్పుడే ఆ సాంకేతికతకు సార్ధకత అని నమ్మిన గొప్ప అభివృద్ధి దార్శనికుడు మన చంద్రబాబు కావడం తెలుగు వారందరికీ గర్వకారణం అని కొనియాడారు.చంద్రబాబు విజన్‌కు నిదర్శనం 'హైటెక్ సిటీ' అని, ఐటి అంటే "ఇన్కమ్ టాక్స్" అని మాత్రమే తెలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, ఐటి అంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనే మాటని పరిచయం చేసిన గొప్ప ఆలోచనాపరుడు చంద్రబాబు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, సయ్యద్ చాంద్ బాషా, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు యం.యస్.రెడ్డి, మణి, సంజాకుల మురళీకృష్ణ,సులేమాన్, గంగనపల్లి రమేష్, కృష్ణమూర్తి, మదన్, గాజుల భగత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు శ్రీకాళహస్తి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే దిశగా సోమవారం శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ అతిథి గృహంలో శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మున్సిపల్ శాఖ అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశం నిర్వహించారు.పట్టణంలోని తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపిన ఎమ్మెల్యే, ప్రజల నుంచి వచ్చిన వినతులను నేరుగా స్వీకరించి, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సుధీర్ రెడ్డి ప్రజల సమస్యలు తీర్చడమే మన కర్తవ్యమన్నారు. శ్రీకాళహస్తి పట్టణాన్ని ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దడానికి ప్రతిపాదిత పనులు వేగంగా పూర్తి చేయాలి. అధికారులంతా సమన్వయంతో ముందుకు సాగాలి అని తెలిపారు.అంతేకాకుండా, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైస్ కార్డు మరియు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని కూడా విలేకరుల సమావేశంలో ప్రత్యేకంగా ప్రజలకు వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా మరింత పారదర్శకత, సౌకర్యం లభిస్తోందని, లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూరుతోందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రజలతో నేరుగా సమావేశమై సమస్యలు విని, వాటిని తక్షణం పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.




# స్నేహమంటే ఇదేరా... మీ స్నేహానికి మా జోహార్లు... నెటిజన్లు.

కావలి గాయత్రి న్యూస్ న్యూస్: కావలి పట్టణంలో వంగమూరు నివాసి అయిన మీరామహుద్దీన్ అనే వ్యక్తి టైలర్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పేదరికంలో ఉండి కూడా తన వృత్తితోనే బిడ్డల ను పోషించుకుంటున్నారు. అయితే తన కుమార్తె వివాహం కుదరడంతో తమ ఆర్థిక పరిస్థితి విషయంపై కొంచెం ఆందోళన చెందుతున్న సమయంలో తన స్నేహితులైన ఎం. సుధాకర్ రెడ్డి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడి ఉద్యోగం చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో తను కావలికి వచ్చినప్పుడు ఈ విషయాన్ని మీరా మోహిద్దీన్ తన స్నేహితుల దగ్గర తెలపడంతో స్నేహితులు అయిన ఆర్కే శేషారెడ్డి, లాయర్ నాగేంద్రబాబు, మరియు ఎం. సుధాకర్ రెడ్డి బి రాజేంద్రప్రసాద్ సాఫ్ట్వేర్ బృందం మరి కొంతమంది స్నేహితులు కలిసి తన కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయాన్ని వారి గ్రామమైన ముంగమూరుకు వెళ్లి వారి వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ విషయాన్ని ఆ గ్రామంలోనే పట్టణ ప్రజలు మరియు ఇతరులు సెహ...భాష్ తమ స్నేహితుని కి అందించిన ఆర్థిక సహాయానికి జోహార్లు.... అంటున్న నేటిజన్ల ఇలాంటి స్నేహితులు ఈ రోజుల్లో కూడా ఉన్నారా.... అని వారిలో వారు అనుకోవడం విశేషం. ఏది ఏమైనప్పటికీ ఇలాంటి ఆర్థిక సహాయాలు చేసినప్పుడు భారంలో ఉన్న స్నేహితులకు కొంత ఊరటనిచ్చినట్లు అవుతుందని నెటిజెన్లు ఆలోచిస్తున్నారు.



## చంద్ర గ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వ తేదిన వీఐపీ దర్శన సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు



తిరుమల, గాయత్రి వార్తలు : సెప్టెంబర్ 7వ తేదిన చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 3.30 గంటల నుండి 8వ తేది ఉదయం 3 గంటల వరకు శ్రీవారి ఆలయాన్ని మూసివేయనున్న విషయం విదితమే.

ఈ కారణంగా సెప్టెంబర్ 8వ తారీఖు దర్శనం కొరకు 7వ తేది వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. 8వ తేది నేరుగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులను మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతించనున్నారు.అదేవిధంగా 7వ తేదిన శ్రీవాణి ఆఫ్ లైన్ దర్శనాల సమయాన్ని మధ్యాహ్నం 1 గంటకు మార్పు చేయడం జరిగింది.కాగా సెప్టెంబర్ 16వ తేదిన శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా సెప్టెంబర్ 15వ తేదిన వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## వినాయక నిమజ్జనంపై పర్యవేక్షణ ఎస్పీ హర్షవర్ధన్ రాజు



తిరుపతి, గాయత్రి వార్తలు: తిరుపతి జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జన కార్యక్రమాలను కమాండ్ కంట్రోల్ కార్యాలయం నుండి పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ అధికారులు పలు సూచనలు చేశారు.జిల్లాలో మొత్తం 4670 విగ్రహాలు ఏర్పాటు కాగా, ఇప్పటివరకు 4252 విగ్రహాలు నిమజ్జనం పూర్తయ్యాయి. మిగిలిన 458 విగ్రహాలను దశల వారీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం జరగాలని ఎస్పీ ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో లైటింగ్, భద్రతా ఏర్పాట్లు ఖచ్చితంగా ఉండాలని, వాహనాల ద్వారా విగ్రహాలు తీసుకువచ్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక్క విగ్రహానికి గరిష్టంగా ఐదుగురికి మాత్రమే నిమజ్జన అనుమతి ఇవ్వాలని, ట్రాఫిక్ కు ఆటంకం కలగకుండా చూడాలని ఆయన ఆదేశించారు.డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని, పోలీసు సిబ్బంది విధుల్లో అలసత్వం సహించబోమని హెచ్చరించారు.

# "ప్రతాప్ కుమార్ రెడ్డి పై అక్రమ కేసు అన్యాయం" - కాకాణి



కావలి : గాయత్రి వార్తలు నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న గ్రీవెన్స్ లో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కావలి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై జిల్లా కలెక్టర్ గారికి అర్జీ ఇచ్చిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి లిజిల్లా కలెక్టర్ వద్దకు వచ్చిన వందలాదిమంది కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

# శ్రీకాళహస్తి పట్టణంలో వినాయకుని హెూమం



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం వద్ద ప్రతిష్టించిన వినాయకుడి మండపం సమక్షంలో, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో హెూమం మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తో పాటు, మాజీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిన జి.వెంకట అమర్ నాథ్ మరియు ఇతర పార్టీ శ్రేణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుని ఆశీస్సులు పొందారు. హెూమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా, అందరూ భక్తి శ్రద్ధలతో వినాయకుని సేవలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంలో మాట్లాడిన నాయకులు, వినాయకుని పూజలు సమాజంలో సత్సంకల్పాలను, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

# గణపతి హెూమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం వద్ద వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద కుమార్ ఆధ్వర్యంలో జరిగిన గణపతి హెూమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు పాల్గొని వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి హెూమంలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం కోలా ఆనంద్, వారి మిత్ర బృందంచే ఆయనను ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు గోగినేని భాస్కర్ నాయుడు, సుదర్శన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 1, గాయత్రి వార్తలు : శ్రీకాళహస్తి మండలం కాపుగున్నరి గ్రామంలో శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్లను సోమవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పెన్షన్లు 2000 నుంచి 3000 పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 3000 నుండి 4000లకు పెంచిందని అన్నారు, పింఛన్ అందుకుంటున్న లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వు చూస్తే చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో రైతులకు జీలగలు నవ ధాన్యాలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, రంగినేని చెంచయ్య నాయుడు, కామేష్ యాదవ్, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నుండి కాణిపాక వినాయకునికి పట్టు వస్త్రాలు సమర్పణ



శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు చిత్తూరు జిల్లా కాణిపాకంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గారి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు ఆలయ ఈవో, అధికారులు మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు స్వామి వారి ఆశీర్వచనాలు అందజేసి, చిత్రపటం, ప్రసాదాలు అందించారు.





# నేను ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదు



"నాకు సినిమాల్లో మరో మంచి జీవితాన్ని ఇచ్చిన చిత్రం "సప్తసాగరాలు దాటి" అని అంటోంది రుక్మిణీ వసంత్. తనదైన నటనతో యువతను విశేషంగా ఆకట్టుకుంటోన్న ఈ భామ.. ప్రస్తుతం అగ్రతారల సరసన అవకాశాలు అందుకుంటూ జోరు మీదుంది. త్వరలో శివకార్తికేయన్‌తో కలిసి 'మదరాసి' చిత్రంతో తెరపై సందడి చేయడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రుక్మిణి మాట్లాడుతూ.. "సప్తసాగరాలు దాటి' సినిమా గురించి మాట్లాడకుండా.. మరో చిత్రానికి సంబంధించిన విశేషాలను పంచుకునే స్థాయికి నేను ఇంకా చేరుకోలేదు. ఎప్పటికీ చేరుకోలేనని అనుకుంటున్నా. ఎందుకంటే ఇది నాకు చిత్రసీమలో రెండో జీవితాన్ని ఇచ్చింది. నా కెరీర్‌లో మైలురాయి లాంటి చిత్రమిది. 2019లో సినీరంగంలోకి అడుగుపెట్టాను. ఆ తర్వాత... నాకు మరో అవకాశం వస్తుందా? లేకపోతే నేను ఇంకో ఉద్యోగం వెతకాల్సి వస్తుందా? అని అనుకునేదాన్ని. కానీ ప్రేక్షకులు నన్ను ఆదరించార"ని చెప్పుకొచ్చింది.

# ముగించిన 'ఆల్ఫా' అమ్మాయిలు

'ఆల్ఫా' చిత్రంతో మరోసారి తనలోని యాక్షన్ కోణాన్ని ప్రేక్షకులకు చూపించడానికి సిద్ధమవుతోంది బాలీవుడ్ అందాల తార అలియా భట్. ఆమె, శార్వరీ వాఘ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. శివ్ రావేల్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న మొదటి మహిళా గూఢచారి సినిమా ఇది. తాజాగా ఈ చిత్ర షూటింగ్ ముగిసినట్లు తెలుస్తోంది. "ఇటీవలే అలియా, శార్వరిల మధ్య వచ్చే ఓ ప్రత్యేక పాటను చిత్రీకరించింది చిత్రబృందం. దీంతో ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. త్వరలో టీజర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నార"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతోన్న ఈ సినిమాలో అనిల్ కపూర్, బాబీ దేవోల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'కల్కి 2' రిలీజ్ ఎప్పుడు?.. నాగ్ అశ్విన్ ఏం చెప్పారంటే!



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రెండో పార్ట్‌లోనూ కొంత భాగం షూటింగ్ పూర్తయింది. అయితే మిగతా షూటింగ్ ఎప్పుడు ప్రారంభిస్తారు. రిలీజ్ ఎప్పుడు చేస్తారా అని అంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనిపై నాగ్ అశ్విన్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు."కల్కి2 షూటింగ్ చాలా అంశాలతో ముడిపడిఉంది. అందులో నటీనటులందరికీ కాంబినేషన్ సన్నివేశాలు ఉన్నాయి. అందుకే వారందరికీ కుదిరినప్పుడే చిత్రీకరించాలి. యాక్షన్ సన్నివేశాలు కూడా భారీగా ఉంటాయి. వీటిని చిత్రీకరించడానికి చాలా సమయం పడుతుంది. దీని రిలీజ్‌పై నా దగ్గర కచ్చితమైన సమాధానం లేదు. ప్రస్తుతం కల్కిలో నటించిన స్టార్స్ అందరూ బిజీగా ఉన్నారు. ఈ ఏడాది చివర్లో మేం దీని షూటింగ్ ప్రారంభించాలని అనుకుంటున్నాం. షూటింగ్‌కు తక్కువ సమయం పట్టినప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం పడుతుంది. మరో రెండు సంవత్సరాల్లో దీన్ని మీ ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తా" అన్నారు.సెప్టెంబరు నెల.. వారమో అధ్యాయం.. అలరించడమే ఈ చిత్రాల ధ్యేయం..గురించి మాట్లాడుతూ.. "రెండో పార్ట్ మొత్తం కమల్‌హాసనే ఉంటారు. ప్రభాస్, కమల్ హాసన్‌ల మధ్య సన్నివేశాలు ఉంటాయి. అమితాబ్ బచ్చన్ పాత్రకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. ఈ మూడు పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. వీళ్లే ఆ సినిమాకు మెయిన్. వీళ్లతో పాటు దీపికా పదుకొణె పాత్రకు కూడా ప్రాధాన్యం ఉంటుంది" అని అన్నారు. దీంతో ఈ చిత్రంపై అంచనాలు రెట్టింపయ్యాయి.ఇక ప్రస్తుతం ప్రభాస్ 'రాజాసాబ్', 'ఫౌజీ'లతో బిజీగా ఉన్నారు. ఈ నెలలో రాజాసాబ్ షూటింగ్ పూర్తయ్యే అవకాశం ఉంది. తర్వాత 'ఫౌజీ' సెట్‌లోకి అడుగుపెడతారు. దీనితో పాటు సందీప్ వంగా 'స్పిరిట్' కూడా లైన్‌లో ఉంది . అక్టోబర్‌లో దీని షూటింగ్ ప్రారంభించాలని దర్శకుడు భావిస్తున్నారు. వీటి తర్వాత 'కల్కి 2'లో జాయిన్ అవుతారు.

# కథ కుదిరింది!



కథానాయకుడు రవితేజ త్వరలో 'మాస్ జాతర' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. మరోవైపు కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ కొత్త చిత్రాన్ని ప్రారంభించేశారు. ఇది ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. అయితే దీని తర్వాత ఆయన చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా తేలలేదు. దర్శకుడు కల్యాణ్ శంకర్‌తో పాటు ఓ కన్నడ దర్శకుడు కథలు వినిపించినట్లు ప్రచారం వినిపించినా.. దేనిపైనా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే ఇప్పుడీ విషయంలో స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. 'నిన్ను కోరి', 'మజిలి' లాంటి విజయాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన శివ నిర్వాణ.. రవితేజకు ఓ థ్రిల్లర్ కథ వినిపించినట్లు సమాచారం. అది ఆయనకు నచ్చడంతో సినిమా చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు తెలిసింది. వీళ్ల కలయికలో రూపొందనున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించే అవకాశముంది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది.

# అఫీషియల్.. ఎన్టీఆర్ 'డ్రాగన్'లో హీరోయిన్ ఎవరంటే!





ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. 'డ్రాగన్'గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమాను అధికారికంగా ప్రకటించిన నాటినుంచి అభిమానులు దీని అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ కనిపించనున్నట్లు సోషల్ మీడియాలో కొన్ని రోజుల నుంచి వార్తలు షేర్ అవుతున్నాయి. ఇప్పుడిదే విషయాన్ని నిర్మాత ఎన్వీ ప్రసాద్ అధికారికంగా ప్రకటించారు.ఎన్వీ ప్రసాద్ నిర్మాతగా వ్యవహరిస్తోన్న చిత్రం 'మదరాసి'. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణీ వసంత్ అప్‌కమింగ్ సినిమాల లిస్ట్ చెప్పారు. "మదరాసి'లో రుక్మిణీని ఎంపిక చేసినప్పుడు ఆ అమ్మాయి అప్‌కమింగ్ హీరోయిన్. ఈరోజు 'కాంతార 2'లో ఆ అమ్మాయే, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలోనూ తనే, 'టాక్సిక్'లోనూ తనే హీరోయిన్. ఇప్పటివరకూ ఈ సినిమా కోసం కష్టపడింది. మరో నెల రోజుల తర్వాత 'కాంతార 2' ప్రచారంలో భాగం కానుంది" అని చెప్పారు. దీంతో 'డ్రాగన్'లో ఎన్టీఆర్ సరసన రుక్మిణీనే అని అధికారికమైంది .'కేజీయఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో అలరించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ , మాస్ హీరో ఎన్టీఆర్ కాంబినేషన్ రానున్న చిత్రం కావడంతో 'డ్రాగన్'పై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కర్ణాటకలో ఓ షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. త్వరలోనే హైదరాబాద్‌లో మరో షెడ్యూల్ ప్రారంభించనున్నారట. ఇక ఇందులో బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కూడా కీలకపాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# రజనీ చిత్రంలో విద్యాబాలన్?



'కూలీ'గా ఇటీవలే ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు రజనీకాంత్. ఇప్పుడు మళ్లీ 'జైలర్ 2'ను పూర్తి చేయడంపై దృష్టి సారించారు. విజయవంతమైన 'జైలర్' సినిమాకి కొనసాగింపుగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. రమ్యకృష్ణ, మిర్నా మేనన్, ఎస్‌జే సూర్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ ప్రత్యేక పాత్రల్లో కనువిందు చేయనున్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పుడిందులోని ఓ ముఖ్య పాత్ర కోసం బాలీవుడ్ నటి విద్యాబాలన్‌ను రంగంలోకి దించనున్నట్లు తమిళ సినీ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఇప్పటికే ఈ విషయమై ఆమెతో సంప్రదింపులు పూర్తయ్యాయని.. తన పాత్ర నచ్చడంతో సానుకూలంగా స్పందించిందని తెలిసింది. ఈ సినిమా ప్రస్తుతం చెన్నైలో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. ఈ చిత్రంలో నందమూరి బాలకృష్ణ కూడా ఓ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ సినిమా అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో తెరపైకి వచ్చే అవకాశముంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తున్నారు.